

# మధురమైన ప్రతీకారం

– మంతెన సూర్యనారాయణరాజు

రూఫ్ గార్డెన్‌లో ఓ రౌండ్ టేబుల్ ముందు ఆనందదాయకమైన మందు ప్లస్ పలావ్ పార్టీ జరిగిపోతూంది. దాని చుట్టూ కూర్చున్న ప్రబుద్ధులు ఒకే ఆఫీసుకు చెందినవాళ్ళుకావడంతో వేసిన జోకు వెయ్యకుండా నవ్వుతూ, తుళ్ళుతూ, పేలుతూ మహామజా చేసుకుంటున్నారు. వాళ్ళు అడిగిన వాటిని తెచ్చి త్వరగా ఇవ్వలేక ఉన్నఒక్క బేరరూ ఉక్కిరిబిక్కిరౌతూ మధ్యమధ్య విసుక్కుంటున్నాడు. ఆ బేరర్ పడుతున్న అవస్థను గమనించకుండా అదని, యిదని త్వరగా తెమ్మని సుగ్రీవాజ్ఞలిస్తూనే ఉన్నారు వారు. గత్యంతరం లేక బేరర్ ఒక దాని తర్వాత ఒకటి చేసుకొస్తూనే ఉన్నాడు.

బేరర్ నెత్తికొట్టుకుంటూ "లేచి ఎవళ్ళముఖం చూశానో... ఖర్మ!ఖర్మ! అంటూ భోజనం చేస్తున్న ఆ ఇద్దరికీ బిల్స్ విడివిడిగా అందించాడు. ప్లేట్స్‌లో పెట్టి, ముందు అడిగిన వ్యక్తే మళ్ళీ బేరర్‌నన్నా అడిగి విషయం తెలుసుకోవాలనే ఆసక్తితో "ఏహోయ్! వాళ్ళు పార్టీ చేసుకుంటున్నారా! ఇంతకీ విశేషమేమిటట? అందులో ఎవరికైనా ప్రమోషనొచ్చిందా.. లేక..." అంటూ ఆగాడు...

దూరంగా భోజనం చేస్తూ మరో టేబుల్ దగ్గర ఇద్దరే కూర్చున్నారు. అదొక ఆలిన్‌వన్ హోటల్, ఊరికి చివరిగా విసిరేసినట్టుగా ఉంటుంది. అక్కడేం జరిగినా పట్టించుకోరెవ్వరూ. భోజనం చేస్తున్నవాళ్ళలో ఒక వ్యక్తి మరొకడిని కుతూహలంగా "గురువుగారూ! వీళ్ళంతా ఎవ్వాళ్ళండీ? వచ్చినప్పట్నుంచి చూస్తున్నాను" అంటూ అడిగాడు. అవతలి వ్యక్తి నుండి వెంటనే సమాధానం రాలేదు. కొంపదీసి వీడికిగాని చెవుడుందేమోనని మళ్ళీ అడుగుతూంటే బేరర్ వచ్చి పెరుగు కప్పులు ప్రక్కన పెడుతూ విసుగ్గా "చంపేస్తున్నారండీ! ఎప్పుడు పోతారోగానీ..." అన్నాడు. ఆ గుంపులో ఒకడు బేరర్‌ని పిల్చి ఏదో తెమ్మని పురమాయించాడు.

బేరర్ నెత్తికొట్టుకుంటూ "లేచి ఎవళ్ళముఖం చూశానో... ఖర్మ!ఖర్మ! అంటూ భోజనం చేస్తున్న ఆ ఇదరికీ బిల్స్ విడివిడిగా అందించాడు. ప్లేట్స్‌లో పెట్టి, ముందు అడిగిన వ్యక్తే మళ్ళీ బేరర్‌నన్నా అడిగి విషయం తెలుసుకోవాలనే ఆసక్తితో "ఏహోయ్! వాళ్ళు పార్టీ చేసుకుంటున్నారా! ఇంతకీ విశేషమేమిటట? అందులో ఎవరికైనా ప్రమోషనొచ్చిందా.. లేక... అంటూ ఆగాడు... అతనిముందు కూర్చుని అన్నంతింటున్నవ్యక్తినత్తితో "వ...వ..వ... వచ్చే ఉంటుంది" అన్నాడు అతికష్టంమీద. చంపావు పో! నత్తా బాబూ! అందుకేనేవిటి ఇందాకా నేను నిన్ను అడగ్గానే సమాధానం చెప్పలేకపోయావు. మా నాయనే! అనుకున్నాడు. "సార్! వాళ్ళలో ఎవరికీ ప్రమోషనూ రాలేదు!గాడిదగుడ్డురాలేదు.. ఆ బ్లాక్ ఫేంటాయన భార్య చేసిన పాయసంప్రక్కనున్నాయన తిని ఇరవై నాలుగుగంటలు దాకా ఏమీతేడాచెయ్యకుండా ఉన్నాడట. అంటే దాన్ని అరాయించుకున్నాడన్నమాట.అందుకని అందరికీ బెట్‌కాసి తాను ఓడిపోయినందుకు బ్లాక్ ఫేంటాయన పార్టీ ఇప్పుడిస్తున్నాడండి" అని చెప్పి బేరర్‌లోనికి చక్కాపోయాడు. "బాగుంది వరస. పెళ్ళాం తయారుచేసిన పాయసం అరాయించుకోవడం అంటే ఆయన గారికి భార్యవంటకాలమీద అంత భయం అన్నమాట. ఆ ఇల్లాలు పూర్వాశ్రమంలో ఏ మహారాజు గారాలకూతురో అయ్యుంటుంది. ఈ జన్మలో ఈ మహానుభావుడికి భార్యగా పుట్టిఉంటుంది" అని పైకి అనేశాడు.

"అ...అ,...అ.. అవునండి" అన్నాడు ఎదురుగా కూర్చున్నవ్యక్తి.

* * *

ఇంట్లోకి అడుగుపెడుతూనే తూలుతూ "చం...డీ.! ని...ని.ని..న్నే! చండీ... రా..రాణీ! ఎక్కడున్నావ్?" అంటూ పిలిచాడు పూనకాల నాంచారయ్యలా పానకాలరావు భార్యను. చండీరాణి భర్తకెదురొతూ అనుమానంగా మందు వాసనొస్తే ముక్కుమూసుకుంటూ "అదేవిటీ అలాగున్నారు! అబ్బా! ఏవిటాకంపు. రండి లోపలికి" అంటూ వీధితలుపు గడియపెట్టి భర్తను మరోగదిలోకి తీసుకురావాలని భుజం పట్టుకుంది. "ఛీ! వ..వ..వదులు..న..న్ను..నువ్వ.. ఏవిటి నువ్వు భుజం...మ్మీద..సె..సె. చెయ్యేసి నడిపిత్తావా! నో!నో! అయామ్ గారే నడిచొత్తారు" అంటూ తూలుతూ వెళ్ళి నేలమీదపడ్డాడు.

"ఏవండీ! నాకేదో భయంగా ఉంది. ప్రక్కవాటా వాళ్ళని పిలుస్తాను. ఉండండి" అని వెళ్ళబోతూంటే ఆమెపైటకొంగు అందితే దానిని లాగుతూ పానకాలరావు "చండీ! నిన్నే సెండీ! ఈ...ఈ... మాత్తరం దానికి ఆ..ళ్ళెందుకే! అయినా కొండంత నేనుండగా నీకు బ...బ..బయమేంటి?" అంటూ లేచి భార్య భుజంమీద చెయ్యి తానే వేసి ముందుకునడిచాడు. "జాగ్రత్త! కాస్తముందుకు చూసుకునడవండి. ఎవరన్నా తేరగా మందిప్పించాడే అనుకోండి.. మరీ అంత ఎక్కువగా తాగేస్తే మీ ఆరోగ్యం ఏంకాను. ఆపై నా బ్రతుకేమైపోనూ..." అంటూ ముక్కుపట్టుకుని పక్కు చీదేస్తూ బుడిబుడి దీర్ఘాలు తియ్యబోయింది.


"చీ!చి!చీ! మొత్తానికి ఆడదాన్ననిపించుకున్నావు. నేను ఒకడు తేరగా ఇప్పిస్తే మాత్రం అంత తేలిగ్గా ఈల్లెపోయి తాగేస్తాననుకున్నావా! తప్పు సరిదిద్దుకో! ది..ద్దుకున్నావా! ఏ దిదిద్దుకున్నావా అని... అ...అడుగుతున్నా!" అన్నాడు. కళ్ళు మూతలుపడిపోతున్నా నులుముకుని మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాడు పానకాలరావు.

"ఆ!ఆ! దిద్దుకున్నానండి. మాయదారితాడుగు, వాగుడు" "ఇ...వ్వా..ళ!ఇవ్వాళ! ఏది.. ఇంటన్నావా! ఇవ్వాళ ఐయామ్‌గారే అంటే ఈ నీపతి...దేవుడు పూన..కాలరావు.. కాదు.కాదు.పానకాలరావే! ఏంటయ్యిందబ్బా! నోటంటామాటలు సరిగారాడంలేదు" అంటూ తనలో తానేగొణుక్కున్నాడు.


"మందెక్కువయ్యిందిలెండి. సరిగ్గా మంచం ఎక్కి కూర్చోండి. తర్వాత తీరికగా మీరుచేసిన నిర్వాకాన్ని చెప్పుకొద్దురుగాని" అంది. "అవును... ఎక్కడిదాకా చెప్పాను" అంటూ అడిగాడు చండీరాణిని. "అదేనండీ ఎవరన్నా తేరగా ఇప్పిస్తేనే తాగుతానా అని గావును అఘోరించారు" అంది ముఖం చిట్లిస్తూ లోనికి వెళ్ళబోతూ "అ..ఘోరించానా! అహ్హహ్హ! అది కాదు. ఇవ్వాళ నువ్వు పొద్దున్న తయారుచేసిన మొక్కజొన్న గింజలతో పాయసం తిని మా ఆఫీసులో పన్జేసే సుబ్బారావు ఇంకా ఏం తేడా చెయ్యకుండా ఉక్కుముక్కులా బ్రతికే ఉన్నాడు. అందుకని నేనే బ్రహ్మాండంగా అందరికీ పార్టీ ఇచ్చేసా! అంటూ ఆవులిస్తూ చిటికవేసుకుంటూ చెప్పాడు. నిద్రా దేవత అతడిని తన ఒళ్ళోకి లాక్కుపోతోంది. "ఆఁనేను అంతవంట రాని వాజమ్మననా మీ ఉద్దేశం. అప్పుడుడూ ఏవో పుస్తకాలు చదువుతూ కొత్తవంటకాలు ప్రాక్టీసు చేస్తా. ఇంకా టైమ్ దొరికితే ఏ నవల చదువుతూనే కాస్త కారం ఎక్కువగానో, ఉప్పు ఎక్కువగానో, పసుపు ఎక్కువగానో వేసినంత మాత్రాన మీరు వాడు, ఆ సుబ్బిగాడు మనింటి

"సర్కస్‌లో పులులు, సింహాలు మీరంటే తెగభయపడ్తాయి. వాటిని మీరెలా లొంగదీసుకున్నారూ అడిగాడు విలేఖరి రింగ్‌మాస్టర్‌ని.

"మా ఇంట్లో మావిడ గదమాయిస్తూ నన్ను కంట్రోల్ చేస్తుంది. ఆవిడని తలచుకొని నా హంటర్ ద్వారా ఆ 'కసిని' వీటి మీద తీర్చుకుంటూ...



కథ



చిట్కా : మీ ఆయన బైరాగుల్లో కలిశాడటగా ఎందుకు అడిగింది పక్కింటి పంకజాక్షి
"గంజాయి" వ్యాపారం జోరుగా చేయొచ్చని చెప్పింది నీరజాక్షి మెల్లిగా.

— పి.అవంతి
సికిందరాబాద్.

దగ్గర తినెళ్ళి మీకు చెప్పాడు. దానితో తగుదునమ్మా అని నీకేదో కాకపోతే పందెం అని మీరు రెచ్చిపోయి పార్టీ ఆఫర్ చేసుంటారు. నాకు తెలుసు. దానితో ఇలా పార్టీ పేరుచెప్పి మీరు పీకల్దాకాతాగి, వాళ్ళందరి చేతా పీకల్దాకా తాగించి తగలడ్డారు. అంతేగా! అంది గొంతు పెంచి అరుస్తూ అపరకాళికా దేవిలా చండీరాణి. "అబ్బా! ఊరుకోవే! నాకు..ని..నిద్దరొస్తోంది" అన్నాడు జోగుతూ.. "ఏవండీ! లేవండీ" అంటూ చండి గర్జించింది.

కళ్ళునులుముకుంటూ భార్యవైపు చూస్తూ భయంగా పానకాలరావు "ఏవిటే! అలా కాళిక మ్మోరిలా చూస్తున్నావు, నన్నుగాని చంపుకు తింటావా! మా అమ్మకు నేనొక్కణ్ణే!' అన్నాడు. ఇంట్లోంచి కిరసనాయిల్ డబ్బా వేగంగా తెచ్చిందక్కడికి చండి. "ఏవండీ! ఇదిగో ఇదేవిటో తెలుసా!" "ఆ!ఆ! తె..లు..సు. అందులో కిరసనాయిలుంటుంది. కొంపదీసి దాన్ని వంటిమీద వంపుకుని నీ అంతట నువ్వే తగలెట్టుకుంటావా! వద్దే! అమ్మో ఎక్కిందాంట్లో అప్పుడే సగం దిగిపోయినట్టుందే! అలా తగలెట్టుకుంటే వరకట్నం చావని నన్ను అరెస్టు చేసి కృష్ణజన్మస్థానానికి పంపించేస్తారు. నా మాటవిను ఆగు" "నేను మీరనుకున్నంత పిరికిదాన్ని కాదులేండి. ఈ డబ్బా మీద వట్టేసి చెప్పండి పార్టీకెంత ఖర్చుపెట్టారు?" అని నిలదీసింది భర్తను చండీరాణి.

"ఎంతోనా!ఎంతోనా! ఆఫ్టరల్ ఫైవ్ హండ్రెడ్!" ఆవులిస్తూ చెప్పాడు.


"అమ్మో!అమ్మో! అంతడబ్బేనా! రానీయండి. ఆ సుబ్బిగాడిని. మళ్ళీ మనింటికొచ్చినప్పుడు రెండుకాళ్ళు విరగ్గొటిపారేస్తాను. ఆ తర్వాత ఏం జరుగుతుందో చూస్తాను. అయినా ఆ దొంగవెధవతో మీకు స్నేహమేమిటండీ అంటే నామాట వినిపించుకోరు మీరు. ఆ గాడిదకొడుకు మీ చేత ఏదోరకంగా డబ్బు ఖర్చు పెట్టించాలని ఎప్పుడూ ఏవో పందాలువేస్తుంటాడు" అంటూ ఈసారి బుడిబుడి దీర్ఘాలు తీయసాగింది.

గృహవాతావరణం వేడెక్కిందన్న విషయం గమనించి పానకాల్రావు "ఇప్పుడేం ముంచుకొచ్చిందని.. ఆ ఏడుపు. నెత్తిమీదుంటంది నీళ్ళకుండెప్పుడూ.. ఆపెయ్! ఆపేయ్! వాడికి నేను నా ఇంట్రెస్టుతో పార్టీ ఇచ్చాను తప్పా! నాకు తెలియక అడుగుతాను. నీ చేతివంట తిని కదా మా బామ్మ కాశీవెళ్ళి మళ్ళీ తిరిగిరాకుండాపోయింది. నువ్వు పెట్టేగడ్డి తినలేకమా పినతల్లికొడుకు అన్నగారిల్లని నాఇంటికి చదువుకోడానికొచ్చి దేశాలు పట్టిపారిపోయాడు" అంటూ ఇంకా ఏవో గత స్మృతుల్ని ఏకరువుపెట్టే ప్రయత్నం చెయ్యబోయాడు. "ఇంక ఆపుతారా! ఆపడానికేమన్నా తీసుకుంటారా! వాళ్ళు తిని ఉండలేక వళ్ళు బలిసి వెళ్ళిపోయారు. చచ్చిపోలేదుగా! ఇంకా నా వల్లకాదు. ఇలా డబ్బు మంచినీళ్ళప్రాయంగా ఖర్చు చేస్తూంటే మీతో కాపురం చెయ్యడం నావల్లకాదు. ఏనుయ్యో గొయ్యే చూసుకుంటాను. కనీసం 'అమ్మా' అనడానికైనా కడుపునపుట్టిన నలుసైనా లేదనే చస్తే ఏడవడానికి మీరు తప్ప"ఆమాట పూర్తి అవుతుండగానే ఆమె గొంతుపూడుకుపోయింది. కళ్ళుజలపాతల్లా వర్షించసాగాయి. పెరట్లోకి వేగంగా పరిగెట్టుకెళ్ళిపోయింది చండీరాణి.

పదినిమిషాలు గడిచింది. రాత్రి పదిగంటలు కావస్తొంది కీచురాళ్ళ సంగీత సమ్మేళనం. నిజంగా అన్నంతపనీ చేస్తుందేమోనని పానకాలరావు తూలుతూ వెళ్ళి బాత్రూమ్‌లో ముఖం కడుకున్నాడు. ముఖం తుడుచుకుంటూ పెరట్లోకి వెళ్ళాడు. అప్పుడే నూతిలో ఏదోపడ్డ పెద్ద శబ్దం వినిపించింది. ఎక్కిన నిషాలో మూడవవంతులు దిగిపోయినట్లైంది. గాబరాతో పరిగెట్టుకుని నూతిదగ్గరకెళ్ళాడు. నూతిలోకి తొంగిచూస్తూ "చండీ!చండీ! ఎంతపనిచేశావు" అంటూ జుట్టు పీక్కున్నాడు. శవం తేలిన జాడగాని, బుడబుడమన్న శబ్దాలు గానీ వినిపించకపోయేసరికి, పానకాలరావుకి అనుమానం వచ్చింది. పెరటిలైటువేశాడు. నుయ్యి, చాలా లోతైనది. దిగుదామంటేతిరిగి పైకిరావడం కష్టం. ఇప్పుడెలారా భగవంతుడా! అనుకుంటూ రానున్న పర్యవసానాలు గురించి ఆలోచిస్తూ నూతికి జారగిలబడి నూతి పళ్ళెంమీద కాళ్ళు జాపుకుని దేవదాసులాజోగసాగాడు.

కరెంటు పోయింది. దూరంగా వీధిలోకుక్కలు అదేపనిగా అరుస్తున్నాయి. పానకాలరావుకి భయమేసి ఇంట్లోకొచ్చేశాడు. పావుగంటలో కరెంటు వచ్చింది. వంటగదిలోకెళ్ళి మజ్జిగ దాహంతో తాగాడు. తెల్లవారితే తనపరువేం కాను. ముందుగానే తానువెళ్ళి పోలీసులకు సరెండరైపోతే బెటర్ అనుకున్నాడు. రకరకాలైన ఆలోచనలతో పడగదిలోకి వచ్చాడు. డబుల్‌కాట్ మంచమీద చండీరాణీ ఎంతోఅందంగా స్టైల్‌గా నిద్రపోతూ కనిపించింది. ఇది భ్రమకాదుగదా అని చెయ్యిగిల్లుకున్నాడు బాధ తెలిసింది. దగ్గర కెళ్ళి ఆమె వంటి మీదతట్టాడు. ఆమె ప్రక్కకి ఒత్తిగిల్లుతూ "అబ్బా! నిద్దరొస్తొంది. ముందాబెడ్‌లైట్ తీద్దురూ!" అంది.

బెడ్‌లైట్ స్విచ్ ఆఫ్ చేస్తూ చండీరాణి ప్రక్కగా పడుకుంటూ "అమ్మదొంగా! ఎంత తియ్యాగ తీర్చుకున్నావు నీ ప్రతీకారం" అంటూ ఆమె మీద చెయ్యివెయ్యబోయాడు. ఆమె విసురుగా దాన్ని దూరంగా తోసింది. మరో అరగంట అలాగే ఓపికపట్టాడు. పానకాలరావుకి ఇప్పుడు అసలు నిద్దరే రానంటోంది. చండీ తనవైపుకు తిరిగి పడుకుంది. భార్యను ముగ్గులోకి దింపాలనే తాత్పత్రయంతో చక్కిలిగిలిపెట్టాడు. ఆమె ముందుకాస్త రుసరుసలు, బుసబుసలు ప్రదర్శించినా ఇద్దరి మధ్యా చీకటిపిచ్చి ముదరడంతో రాజీకొచ్చేశారు. ★



తల్లి : ఒరేయ్ ! చింటూ —బంటూ ఏం చేస్తున్నార్రా !
చింటూ : నువ్వు లడ్డూలు చేసి అటక మీద వాటిని లాగించే పనిలో 'బిజీ' గా ఉన్నాడు.
గుంటూరు జొన్నకూటి ప్రశాంతి